క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

పాల్వంచరూరల్: మండల పరిధి పునుకుల గ్రామంలోని అద్భుత ఆంజనేయ స్వామి ఆలయ 9వ వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త మందలపు నాగేశ్వరరావు చౌదరి, పద్మావతి దంపతులతోపాటు భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లెందురూరల్: ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ప్రధానమైన వాటిని అమలు చేయడాన్ని హర్షిస్తూ మండలంలోని పోచారం తండా గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి స్థానికులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వాంకుడోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల వ్యయంతో ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు వరుసగా అమలు చేస్తూ ప్రజలకు కాంగ్రెస్‌పై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వాంకుడోత్ శ్రీనివాస్, గుగులోత్ రాందాస్, వాంకుడోత్ దేవుల, బోడ రాము, తేజావత్ సక్రాం, సాధు, సతీష్, అఖిల్ అహ్మద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కిన్నెరసానిలో శివరాత్రి సందడి


బోటు షికారు చేస్తున్న పర్యాటకులు

పాల్వంచరూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిలో పర్యాటకులు సందడి చేశారు. మండలంలోని కిన్నెరసానికి శుక్రవారం జిల్లా నలుమూలల నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా డ్యామ్ పైనుంచి జలాశయాన్ని, డీర్‌పార్కులోని దుప్పులను వీక్షించారు. సెల్ఫీలతో ఉదయ నుంచి సాయంత్రం వరకు ఆనందోత్సవాల నడుమ గడిపారు. 241 మంది పర్యాటకులు కిన్నెరసానిలోకి ప్రవేశించడం ద్వారా వైల్డ్‌లైఫ్ శాఖకు రూ.6,875, 70 మంది బోటు షికారు చేయడం ద్వారా టూరిజం కార్పొరేషన్ సంస్థకు రూ.5,250 ఆదాయం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు.


కొత్తగూడెంటౌన్: గణేష్‌టెంపుల్‌లో...


ఇల్లెందురూరల్: అభిషేకం చేస్తున్న భక్తులు


పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయంలో...


కొత్తగూడెంటౌన్: ప్రగతినగర్ శివాలయంలో..

ఓం నమఃశివాయ

- శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం


ఇల్లెందు: శ్రీ హరిహర క్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో శివుడి విగ్రహం

మహాశివరాత్రి పర్వదినం శుక్రవారం శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. ఆలయాల్లో పరమశివుడికి రుద్రాభిషేకం, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు భక్తులు స్థానిక ఆలయాలకు పోటెత్తారు. కుంకుమార్చనలు, సామూహిక పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆలయాల వద్ద పులిహోర, మజ్జిగ, తాగునీరు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రి శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


జూలూరుపాడు: స్వామిని దర్శించుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్


సింగరేణి(కొత్తగూడెం): గౌతంపూర్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


టేకులపల్లి: కొప్పురాయి గ్రామంలో పూజలు చేస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మీ దంపతులు


జూలూరుపాడు: పాపకొల్లులో...


సుజాతనగర్: పూజలో పాల్గొన్న భక్తులు


ఇల్లెందురూరల్: శివుడికి అభిషేకం...


ఇల్లెందు: కోటిలింగాలలో ...


కూరగాయల మార్కెట్ వద్ద శ్రీ జగదాంబా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో...


కొత్తగూడెంటౌన్: ఏరియాలోని వీకే 7 షాప్ట్ వద్ద శివాలయంలో..


ఇల్లెందు: శ్రీ హరిహర క్షేత్రంలో...


టేకులపల్లి: కొండెంగులబోడులో స్వామి దర్శనానికి క్యూలో వెళ్తున్న భక్తులు



పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం, తిలకిస్తున్న భక్తులు


పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయంలో ...


నంది విగ్రహం వద్ద భక్తులు


టేకులపల్లి: సిద్ధారంలో...


వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శివ కల్యాణం


కొత్తగూడెంటౌన్: బూడిదగడ్డలోని భవానీ అమ్మవారి ఆలయంలో...

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


కొత్తగూడెంరూరల్: షీటీమ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాల, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలను సన్మానించారు. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ... మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమాజంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తివంతులు స్త్రీమూర్తులేన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్ష నుంచి స్త్రీలు విముక్తి పొందాలని, అప్పుడే ఈ సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని, అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: మహిళలను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొత్తగూడెంఅర్బన్: పాఠకులతో జిల్లా గ్రంథాలయ అధికారులు


ఇల్లెందురూరల్: మహిళలను సన్మానిస్తున్న స్త్రీశక్తి సమాఖ్య ప్రతినిధులు


జూలూరుపాడు ప్రభుత్వాస్పత్రిలో కేక్ కట్ చేస్తున్న మహిళా ఉద్యోగులు


ఇల్లెందు: 2వ వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


పాల్వంచ: ఏఎస్ఐ కస్తూరిని సన్మానిస్తున్న ఎస్ఐ రాము, స్థానికులు


టేకులపల్లి: లచ్చతండాలో అంగన్‌వాడీ టీచర్లను సన్మానిస్తున్న గ్రామస్తులు


సింగరేణి(కొత్తగూడెం): గని ఆవరణలో మహిళా కాంట్రాక్ట్ కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

నేడు విద్యుత్ సరఫరా బంద్

టేకులపల్లి: శనివారం టేకులలపల్లి మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టేకులపల్లి విద్యుత్ శాఖ ఏఈ హట్కర్ దేవా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టేకులపల్లి, బొమ్మనపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతులు కారణంగా ఉదయం 9 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాల్వంచరూరల్: మండల పరిధి నాగారం వద్ద గల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మరమ్మతులు నిర్వహించనున్నట్లు రూరల్ ఏఈ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా సబ్‌స్టేషన్ పరిధిలోని రంగాపురం, నాగారం, తోగ్గూడెం, సంగం, దంతలబోరు గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కేసు నమోదు

ఇల్లెందురూరల్: మండలంలోని ఇంధిరానగర్‌కు చెందిన శశికళ అనే యువతి అదృశ్యంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఈనెల 6వ తేదీ రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో శశికళ ఇంటి నుంచి వెళ్లిపోయినట్లుగా ఆమె తల్లి అచ్చమ్మ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో బాలుడు మృతి

ఇల్లెందురూరల్: మండలంలోని పోలారం గ్రామపంచాయతీ బొంబాయి తండా గ్రామానికి చెందిన జర్పుల కార్తీక్ (14) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కొంతకాలంగా రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కార్తీక్‌ను గురువారం ఖమ్మంలోని ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ కార్తీక్ శుక్రవారం మృతి చెందాడు. కార్తీక్ ప్రస్తుతం ఇల్లెందులో 8వ తరగతి చదువుతున్నాడు.

లింగయ్య దొరకే ఎంపీ టికెట్ ఇవ్వాలి



ప్రచారం చేస్తున్న తుడుందెబ్బ నాయకులు

టేకులపల్లి: మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ చందా లింగయ్య దొరకే ఇవ్వాలని జాతీయ ఆదివాసీ అఖిలపక్షం, ప్రజాసంఘాల జేఏసీ పిలుపునిచ్చిందని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని టేకులపల్లి, కోయగూడెం, రావులపాడు, ముత్యాలంపాడు, కిష్టారం, కొత్తూరు, తుమ్మల చిల్క, పెట్రాంచెల్క తదితర గ్రామాల్లో పర్యటించిన నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలో ఆదివాసీ సామాజిక వర్గానికి చెందినవారు అధికంగా వున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈసారి చందా లింగయ్య దొరకు ఇవ్వాలని డిమాండ్ చేవారు. పూనెం బాలకృష్ణ, దుగ్గారపు వీరభద్రం, సూర్నబాక రామారావు, గొగ్గల సీతారాములు, తాటి రవి, మహేష్ పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ

సుజాతనగర్: నాయకులగూడెం వద్ద శుక్రవారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టింది. వివరాలు... జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కుమార్ సుజాతనగర్‌లో సరుకులు తీసుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో నాయకులగూడెం వద్దకు చేరుకోగానే ఖమ్మం నుంచి వేగంగా వస్తున్న ఓ కారు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైకు నడుపుతున్న వినోద్ కుమార్ తల, నడుముకు గాయాలు కాగా, వాహనం వెనుక కూర్చున్న అతని ఐదేళ్ల కుమారుడు లిఖిత్‌కు కూడా బలమైన గాయాలయ్యాయి. బాధితులను 108 వాహనంలో కొత్తగూడెం తరలించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన కారు డ్రైవర్ బి.నరేష్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జుబేదా బేగం తెలిపారు. కాగా గాయపడిన తండ్రీకొడుకుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

ట్రాక్టర్లు పట్టివేత


స్వాధీనం చేసుకున్న మట్టి ట్రాక్టర్లు

జూలూరుపాడు: మట్టి, ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను గురువారం అర్ధరాత్రి స్థానిక పోలీసులు పట్టుకున్నారు. జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్సై బి.తిరుపతిరావు, హెడ్‌కానిస్టేబుల్ కె.దయానంద్ పోలీస్ సిబ్బందితో వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి, అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి, ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జూలూరుపాడు మార్కెట్ యార్డుకు కేటాయించిన ప్రభుత్వ స్థలంలో అక్రమార్కులు జేసీబీతో తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకోగా, కరివారిగూడెం పెద్దవాగు ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తుండగా పట్టుకున్నారు. జేసీబీని పట్టుకోకపోవడం పట్ల ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లు, రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఏఎస్సై తిరుపతిరావు తెలిపారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు చెప్పారు.